## క్లుప్తంగా

### శ్రీవారి సేవలో ప్రముఖులు



శ్రీవారి దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీసుధా



హర్షవర్ధన్

**తిరుమల:** తిరుమల శ్రీవారిని ఆదివారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీసుధా, మద్రాస్ హైకోర్టు జస్టిస్ సెంథిల్ కుమార్, సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ రావు దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా.. టీటీడీ అధికారులు ఘనంగా లడ్డు ప్రసాదాలతో సత్కరించారు.



మద్రాస్ హైకోర్టు జస్టిస్ సెంథిల్ కుమార్

### ఓబీసీ జిల్లా కార్యదర్శిగా గోపి గౌడ్

**తిరుపతి కల్చరల్:** పీసీసీ ఓబీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా బయిలు గోపి గౌడ్‌ను నియమించినట్లు పీసీసీ ఓబీసీ విభాగం చైర్మన్ మూలా వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతికి చెందిన బయిలు గోపి గౌడ్ గత 30 ఏళ్లుగా పార్టీలో వివిధ హోదాల్లో చేసి కృషిని గుర్తించి ఆయనకు పదవి కల్పించినట్లు పేర్కొన్నారు.

### ముస్లిం, క్రిస్టియన్లకు డీఎస్సీ ఉచిత శిక్షణ

**తిరుపతి కల్చరల్:** రాష్ట్ర ప్రభుత్వం సీఈడీఎం వారి ఆధ్వర్యంలో ముస్లింలు, క్రిస్టియన్ విద్యార్థులకు డీఎస్సీ ఉచిత కోచింగ్‌తోపాటు ఉచిత మెటీరియల్, ఉచిత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు శ్రీప్రజ్ఞ స్టడీ సర్కిల్ సెంటర్ డైరెక్టర్ సి.మల్లీశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష్మీపురం సర్కిల్ సమీపంలోని నారాయణపురంలోని శ్రీప్రజ్ఞ స్టడీ సర్కిల్ సెంటర్‌లో ఈ డీఎస్సీ ఉచిత శిక్షణ ఉంటుందని తెలిపారు. ఉచిత కోచింగ్‌తోపాటు ప్రముఖ ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్ హరిబాబు మోటివేషన్ తరగతులు కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు. డీఎస్సీ ఉచిత కోచింగ్‌కు హాజరయ్యేవారు డీఎస్సీ అప్లికేషన్‌తో పాటు రేషన్ కార్డు, ఆధార్, బీఈడీ, డీఎడ్ సర్టిఫికెట్లతో రెండు రోజుల్లోపు తమ సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఆసక్తి గల వారు 73827 53550, 99123 77296లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ అవకాశాన్ని డీఎస్సీ పరీక్షకు హాజరయ్యే ముస్లిం, క్రిస్టియన్లు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

### కర్ణాటక ప్రభుత్వ నిర్ణయం అనాలోచితం

**చంద్రగిరి:** కర్ణాటక ప్రభుత్వం రాష్ట్రంలోని దేవాలయాల ఆదాయంపై పన్ను వసూలు చేసి, ఖజానా లోటును భర్తీ చేయాలనే ఆలోచన ఆ ప్రభుత్వ దివాలాకోరుతనాన్ని స్పష్టం చేస్తోందని దక్షిణ భారత అర్చక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.ఎన్ గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ఏనాడో దాతలు, భక్తులు ఇచ్చిన విరాళాలు, నిధులను కేవలం సాంప్రదాయ వారసత్వంగా నిర్వహింపబడుతున్న ఆలయాల అభివృద్ధికి, నిత్యకైంకర్యాలకు వినిగించుకోవాలే కానీ వాటిని ఇతర పనులకు ఉపయోగించడం, లేదా ఆలయాల ఆదాయంపై పన్ను విధించడం లాంటి చర్యలు చట్ట విరుద్ధమవుతాయని ఆయన పేర్కొన్నారు. ఆలయాల్లో పనిచేసే అర్చకుల జీతాలకు ఎసరుపెట్టాలనే ఆలోచన చేసి, కర్ణాటక పభుత్వం నవ్వులపాలైందని, తిరిగి ఆలయాల ఆదాయంపై పన్ను విధింపు ఆలోచన దిగజారుడుతనంగా నిలుస్తోందన్నారు. ఇలాంటి నిర్ణయాలతో మరింత అపఖ్యాతి పాలుకాకముందే ఈ ఆలోచనను విరమించుకోవాలని గోపాలకృష్ణ కోరారు.

### ఎమ్మెల్యే పెళ్లికానుక అందజేత



పెళ్లికానుక అందజేస్తున్న సచివాలయ కన్వీనర్

**రామచంద్రాపురం:** మండలంలోని కేకేవీపురం గ్రామంలో త్వరలో వివాహం చేసుకోనున్న వధువు ప్రభుజ్యోతి తల్లిదండ్రులకు సచివాలయ కన్వీనర్ జానకీరాం, జ్యోతి ఆదివారం ఎమ్మెల్యే పెళ్లికానుక అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తమ సొంత నిధులతో చంద్రగిరి నియోజకవర్గంలో వివాహం చేసుకోబోతున్న వధూవరులకు పట్టువస్త్రాలు, బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, పసుపు కుంకుమ, పెళ్లికుమార్తెకు గాజులు, గ్రీటింగ్ కార్డు, తిరుమల శ్రీవారి ప్రసాదాలను అందిస్తున్నట్లు తెలిపారు.

# బాబు వస్తే సచివాలయ వ్యవస్థ నిర్వీర్యం

- చరిత్రలో నిలిచిపోయేలా జగనన్న సంక్షేమ పథకాలు
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి



ఎంఆర్‌పల్లి ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి



భూమన అభినయ్‌రెడ్డికి మద్దతుగా ఉండి గెలిపించుకుంటామంటున్న డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, ఎస్కే బాబు, కార్పొరేటర్ కోటూరు ఆంజినేయులు, నల్లాని బాబుతోపాటు మద్దతు తెలుపుతున్న ఆటోకార్మిక యూనియన్ నాయకులు

**తిరుపతి మంగళం:** పొరపాటున చంద్రబాబు అధికారంలోకి వస్తే సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేసి వలంటీర్లను రద్దు చేస్తాడని డిప్యూటీ మేయర్, వైఎస్సార్ సీపీ తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. తిరుపతి 19వ డివిజన్‌లో మహిళలతో, మాజీ సైనికులతో, ఆటోయూనియన్ కార్మికులతో, జీవకోనలోని నాదార్లతో ఆదివారం భూమన అభినయ్‌రెడ్డి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న అధికారంలోకి రాగానే చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ పథకాలను అందించారన్నారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలను దళారీ వ్యవస్థ లేకుండా సచివాలయ వ్యవస్థ ద్వారా వలంటీర్లు నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నారన్నారు. అలాంటి వలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలని చంద్రబాబు చెప్పడం సిగ్గు చేటన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో దళారీలను పెంచిపోషించే చంద్రబాబుకు పేదల ఇంటికే వలంటీర్లు పైసా కూడా తీసుకోకుండా సంక్షేమ పథకాలు అందించడం ఇష్టం లేనట్లుందన్నారు. ఇలాంటి నాయకుడికి ఓట్లు వేస్తే మన నెత్తిన మనమే చెత్త వేసుకున్న వాళ్లమవుతామని హెచ్చరించారు. సీఎం జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, తాను తిరుపతిలో చేసిన అభివృద్ధి చూసి రానున్న ఎన్నికల్లో ప్రజలు గంట సమయం ఓటు వేసేందుకు కేటాయిస్తే, నగర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఐదేళ్లు బాధ్యతగా పనిచేస్తామని చెప్పారు. తిరుపతి డిప్యూటీ మేయర్‌గా ఉండి నగర అభివృద్ధికి ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. 20 ఏళ్లల్లో ఎవ్వరికీ సాధ్యం కాని అభివృద్ధిని చేసి చూపానన్నారు. తిరుపతి నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామన్నారు. 22 మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణంతో తిరుపతి నగరంలోని రహదారులు స్వర్గధామంగా మారాయని సగర్వంగా చెప్పారు. రానున్న రోజుల్లో తిరుపతిని క్రైం ఫ్రీ సిటీగా, అత్యంత పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. సమావేశాల్లో డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్కే బాబు, కార్పొరేటర్లు కోటూరు ఆంజినేయులు, ఆరణి సంధ్య, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు నల్లాని బాబు, టౌన్‌బ్యాంక్ డైరెక్టర్ మబ్బు నాథమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమావేశానికి హాజరైన మహిళలు, స్థానిక ప్రజలు

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**తిరుచానూరు(చంద్రగిరి):** వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన భరతనాట్యం అలరించింది. బెంగళూరుకు చెందిన రంజని, ఉమేష్ ఆధ్వర్యంలో కళాకారులు నిర్వహించిన భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా రంగపూజ, పుష్పాంజలి, తొడియంగల, గణపతి స్తోత్రం, థిల్లాన, అన్నమయ్య సంకీర్తనలు తదితర పాటలకు కళాకారులు ప్రణమ్య, ధాన్విక, దీపిక, సహస్ర, సాన్వికా రెడ్డి, గౌతమి, జ్ఞాపిక, ఇషిత, అఫ్సాన, అక్షయ, లావణ్య దిశా, ప్రజ్ఞా భరద్వాజ్, సృజతన, శ్రీనిధి నాగరాజ్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కళాకారులను ఏట ఖాదర్‌వల్లీ సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ పాల్గొన్నారు.



నాట్యం చేస్తున్న కళాకారులు

## రేపు 'మూడు దారులు' పుస్తక పరిచయ సభ

**తిరుపతి సిటీ:** ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు దేవులపల్లి అమర్ రచించిన 'మూడు దారులు' పుస్తక పరిచయ సభ ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్ వేదికగా మంగళవారం నిర్వహించనున్నారు. న్యూఢిల్లీలోని ప్రముఖ రూప పబ్లికేషన్స్ సంస్థ ఈ పుస్తకాన్ని ప్రచురించింది. ఇదే పుస్తకాన్ని ఆయన ఆంగ్లంలోనూ రచించారు. ఆంగ్ల సంపుటిని గత మాసం 16వ తేదీన ఢిల్లీలో ఆవిష్కరించారు. తెలుగులో రచించిన పుస్తక పరిచయ సభకు పేరొందిన సీనియర్ పాత్రికేయులు, మేధావులు హాజరుకానున్నారు. మూడు దారులు పుస్తక రచనలో ప్రధానంగా రచయిత దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి, చంద్రబాబు నాయుడు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముగ్గురు నాయకులు ప్రజాసేవలో ఎంచుకున్న విభిన్నమైన దారులు, అనుసరించిన పద్ధతులు, పాలనపైన సవివరంగా ప్రస్తావించారు. అధికారం కోసం వెన్నుపోట్లకు సైతం వెనుకాడని వారి తెగింపును కళ్లకు కట్టినట్లు రచయిత పుస్తకంలో పొందుపరిచారు. దీంతో పాటు తెలుగు రాష్ట్రాల ఆవిర్భావం, విలీనం, విభజన పరిణామాలు, ఉద్యమాలు, ఆంధ్రరాష్ట్ర రాజకీయాలపై విశ్లేషణాత్మక రచన చేశారు.

### అక్కగార్ల తిరునాళ్లకు ఆహ్వానం



తిరునాళ్ల ఆహ్వాన పత్రికను మోహిత్‌రెడ్డికి అందజేస్తున్న నిర్వాహకులు

**భాకరాపేట:** అక్కగార్ల వార్షికోత్సవానికి రావాలని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని బోడేవాండ్లపల్లె సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, ఆలయ నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఆదివారం తిరుపతిలో తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డిని వారు కలిశారు. ఎర్రావారిపాళెం మండలం బోడేవాండ్లపల్లె పంచాయతీ మేకల వాండ్లపల్లె వడ్డిపల్లె సమీపంలో ఈ నెల 28 నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే అక్కగార్ల తిరునాళ్లకు రావాలని ఆహ్వానం పలికారు. అమ్మవారి ఉత్సవాలకు తప్పకుండా వస్తానని మోహిత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నరేష్, క్రిష్ణయ్య, బోడేవాండ్లపల్లె డివిజన్ పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, మనోహర్‌రెడ్డి, వార్డు మెంబరు పెద్దికృష్ణ, పంచాయతీ కన్వీనర్ రవి పాల్గొన్నారు.

## గాంధీ తత్వాన్ని అలవరుచుకోవాలి



నవలను ఆవిష్కరిస్తున్న వీసీ, అతిథులు

**తిరుపతి సిటీ:** మొక్కవోని ధైర్యంతో అహింసా మార్గంలో స్వాతంత్య్ర ఉద్యమాన్ని నడిపి విజయం సాధించిన మహాత్మాగాంధీ తత్వాన్ని, ఆలోచన విధానాన్ని మనం అలవర్చుకోవాలని ఎస్వీయూ వీసీ వి.శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎస్వీయూ ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో మూరిశెట్టి గోవింద్ రచించిన 'సుదీర్ఘ స్వప్నం' నవలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం, మన దేశం అనే భావన మనిషిలో కొరవడిందని, నేను అనే భావన సమాజంలో నెలకొనడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘ స్వప్నం గాంధీ ఇతివృత్తంతో రాసిన పుస్తకమని తెలియజేశారు. డాక్టర్ పీసీ వెంకటేశ్వర్లు, నాగోలు క్రిష్ణారెడ్డి, డాక్టర్ సాకం నాగరాజు, యువశ్రీ మురళి, నెమిలేటి కిట్టన్న, బాలసుబ్రమణ్యం, గంగాధరప్రసాద్, ఆముదాల మురళి, రామచంద్రారెడ్డి, దామోదరం సుభద్ర, రాజు పాల్గొన్నారు.

## ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



ఆలయంలో ధ్వజస్తంభాన్ని శుద్ధి చేస్తున్న ఆలయ అధికారులు



సుగంధ ద్రవ్యాలు తీసుకొస్తూ..

**తిరుపతి కల్చరల్:** శ్రీకపిలేశ్వర స్వామివారి ఆలయంలో మార్చి 1 నుంచి 10వ తేదీ వరకు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో ఆదివారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ముందు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం చేపట్టారు. తర్వాత 11.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భాలయం, ధ్వజస్తంభం, ఉప ఆలయాలు, ఆలయ పరిసరాలు, పూజా సామగ్రిని శుద్ధి చేసి సుగంధ ద్రవ్యాలతో ప్రోక్షణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి



చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిపై పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలుకుతున్న మహిళలు, స్థానిక ప్రజలు

- అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- మంగళం గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

**తిరుపతి మంగళం:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటినుంచి చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపట్టారని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళం గ్రామపంచాయతీలో ఆదివారం ఆ డివిజన్ అధ్యక్షులు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ప్రజాదరణ వెల్లువెత్తింది. పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు జాబితా బోర్డును ఆవిష్కరించారు. అనంతరం మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని కేవలం 57 నెలల్లో చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచన చేస్తే, నేడు అర్హులను వెతికి మరీ లబ్ధి చేకూరుస్తున్నట్లు వెల్లడించారు. పథకాల అమలులో కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడడం లేదు.. అర్హత ఉంటే చాలు అందరికీ అందించాలని ప్రభుత్వం పరితపిస్తోందని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో చంద్రగిరి ప్రజల దశాదిశా మారిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గడిచిన నాలుగున్నరేళ్లలో అనేక సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి తలుపు తట్టాయన్నారు. అర్హత ఒక్కటే ప్రామాణికంగా అవినీతికి అవకాశం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయడం జగనన్న ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. మరో వైపు దేశం గర్వపడేలా అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు అందజేస్తున్నామని వెల్లడించారు. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సచివాలయ వ్యవస్థ ద్వారా సార్థకమైందన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా వంటి పథకాలు అమలు చేసిన జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్న గొప్ప నాయకుడు సీఎం జగన్, ఆయనకు మనమందరం అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయలేని విధంగా నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా చేశారన్నారు. ప్రతి పంచాయతీలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రజలకు మంచినీటిని అందిస్తున్నామన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలే తన కుటుంబ సభ్యులంటూ వారి సేవలో తరించారని చెప్పారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, ప్రజల ముంగిటకు వచ్చి ఓట్లు అడగలేక ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో మంగళంలోని పంచాయతీల సర్పంచ్‌లు, అధ్యక్షులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





మంగళం గ్రామంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, గజమాలతో సత్కారం

## ప్రాచీన యుద్ధ కళలను కాపాడుకోవాలి

- ఆదిదేవ ఫౌండేషన్ చైర్మన్ ఆదినారాయణ



తుమ్మలగుంటలో ప్రాచీన యుద్ధ విన్యాసాలు

**తిరుపతి రూరల్:** కర్రసాము, కత్తిసాము, గదాయుధం, ధనుర్విద్య వంటి ప్రాచీన యుద్ధ కళలను కాపాడుకోవాలని ఆదిదేవ ఫౌండేషన్ చైర్మన్ ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని కేవీఎస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆదివారం 'సిలంబమ్' వరల్డ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రాచీన యుద్ధ కళల పోటీలను నిర్వహించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వందలాది మంది చిన్నారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.ఆదినారాయణ మాట్లాడుతూ ప్రాచీన యుద్ధ కళలను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత తోడ్పాటు అందించాలన్నారు. 750 మందికి భోజనాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# రంకెలేసిన కోడెగిత్తలు



దూసుకెళ్తున్న కోడెగిత్తలు

- జనసంద్రమైన గొల్లపల్లి గ్రామం



ప్రత్యేక అలంకరణలో ఉన్న కోడెగిత్త



కోడెగిత్తను నిలువరిస్తున్న యువకులు

**రామచంద్రాపురం:** మండలంలోని సీకాలేపల్లి పంచాయతీ గొల్లపల్లిలో ఆదివారం జల్లికట్టు నిర్వహించారు. వందలాదిమందితో గ్రామం జనసంద్రమైంది. ఉదయం పశువులకు కొమ్ములకు రంగులను పూసి అందంగా తయారు చేశారు. కొయ్యతో చెక్కిన పలకలు, రంగు కాగితాలు, వివిధ రకాల దేవుళ్ల బొమ్మలను అతికించి, డప్పులు కొట్టి పశువులను జనంలోకి వదిలారు. యువకులు పశువులను నిలువరించి వాటి కొమ్ములకు ఉన్న బహుమతులను సొంతం చేసుకోవడానికి పోటీ పడ్డారు. కొంత మంది పశువుల యజమానులు తమకు నచ్చిన నాయకుల చిత్రాలను, వివిధ దేవుళ్ల బొమ్మలను పలకలకు అతికించారు. అనంతరం జల్లికట్టు తిలకించడానికి వచ్చిన ప్రజలకు అన్నదానం చేశారు.





జనంలోకి దూసుకొస్తున్న కోడెగిత్తలు, కోడెగిత్తను నిలువరిస్తున్న యువకుడు

## క్లుప్తంగా

### అక్కగార్ల తిరునాళ్లకు ఆహ్వానం



తిరునాళ్ల ఆహ్వాన పత్రికను మోహిత్‌రెడ్డికి అందజేస్తున్న నిర్వాహకులు

భాకరాపేట: అక్కగార్ల వార్షికోత్సవానికి రావాలని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని బోడేవాండ్లపల్లె సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, ఆలయ నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఆదివారం తిరుపతిలో తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డిని వారు కలిశారు. ఎర్రావారిపాళెం మండలం బోడేవాండ్లపల్లె పంచాయతీ మేకల వాండ్లపల్లె వడ్డిపల్లె సమీపంలో ఈ నెల 28 నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే అక్కగార్ల తిరునాళ్లకు రావాలని ఆహ్వానం పలికారు. అమ్మవారి ఉత్సవాలకు తప్పకుండా వస్తానని మోహిత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నరేష్, క్రిష్ణయ్య, బోడేవాండ్లపల్లె డివిజన్ పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, చంద్రగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మనోహర్‌రెడ్డి, వార్డు మెంబరు పెద్దికృష్ణ, పంచాయతీ కన్వీనర్ రవి తదితరులు పాల్గొన్నారు.

### రైల్వే పీసీ జగదీష్ మృతికి నివాళి



జగదీష్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న తిరుపతి రైల్వే డీఎస్పీ షానుషేక్

రామచంద్రాపురం: మండలంలోని నెత్త కుప్పం గ్రామానికి చెందిన రైల్వే కానిస్టేబుల్ జగదీష్ శనివారం బ్రెయిన్ క్యాన్సర్‌తో మృతి చెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న తిరుపతి రైల్వే డీఎస్పీ షానుషేక్ నెత్తకుప్పం గ్రామానికి చేరుకుని జగదీష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జగదీష్ విధి నిర్వహణలో నిబద్ధతతో, క్రమశిక్షణతో ఉండేవాడని, ఆయన అకాల మృతికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. దహన క్రియలకు రూ. 25,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఎస్‌ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

### కర్ణాటక ప్రభుత్వ నిర్ణయం అనాలోచితం

చంద్రగిరి: కర్ణాటక ప్రభుత్వం రాష్ట్రంలోని దేవాలయాల ఆదాయంపై పన్ను వసూలు చేసి, ఖజానా లోటును భర్తీ చేయాలనే ఆలోచన ఆ ప్రభుత్వ దివాలాకోరుతనాన్ని స్పష్టం చేస్తోందని దక్షిణ భారత అర్చక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.ఎస్ గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ఏనాడో దాతలు, భక్తులు ఇచ్చిన విరాళాలు, నిధులను కేవలం సాంప్రదాయ వారసత్వంగా నిర్వహింపబడుతున్న ఆలయాల అభివృద్ధికి, నిత్యకైంకర్యాలకు వినిగించుకోవాలే కానీ వాటిని ఇతర పనులకు ఉపయోగించడం, లేదా ఆలయాల ఆదాయంపై పన్ను విధించడంలాంటి చర్యలు చట్ట విరుద్ధమవుతాయని ఆయన పేర్కొన్నారు. ఆలయాల్లో పనిచేసే అర్చకుల జీతాలకు ఎసరుపెట్టాలనే ఆలోచనచేసి, కర్ణాటక పభుత్వం నవ్వులపాలైందని, తిరిగి ఆలయాల ఆదాయంపై పన్ను విధింపు ఆలోచన దిగజారుడుతనంగా నిలుస్తోందని, ఇలాంటి నిర్ణయాలతో మరింత అపఖ్యాతి పాలుకాక ముందే ఈ ఆలోచనను విరమించుకోవాలని గోపాలకృష్ణ కోరారు.

### ముస్లిం, క్రిస్టియన్లకు డీఎస్సీ ఉచిత శిక్షణ

తిరుపతి కల్చరల్: రాష్ట్ర ప్రభుత్వం సీఈడీఎం వారి ఆధ్వర్యంలో ముస్లింలు, క్రిస్టియన్ విద్యార్థులకు డీఎస్సీ ఉచిత కోచింగ్‌తోపాటు ఉచిత మెటీరియల్, ఉచిత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు శ్రీప్రజ్ఞ స్టడీ సర్కిల్ సెంటర్ డైరెక్టర్ సి.మల్లీశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష్మీపురం సర్కిల్ సమీపంలోని నారాయణపురంలోని శ్రీప్రజ్ఞ స్టడీ సర్కిల్ సెంటర్‌లో ఈ డీఎస్సీ ఉచిత శిక్షణ ఉంటుందని తెలిపారు. ఉచిత కోచింగ్‌తోపాటు ప్రముఖ ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్ హరిబాబు మోటివేషన్ తరగతులు కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు. డీఎస్సీ ఉచిత కోచింగ్‌కు హాజరయ్యేవారు డీఎస్సీ అప్లికేషన్‌తో పాటు రేషన్ కార్డు, ఆధార్, బీఈడీ, డీఎడ్ సర్టిఫికెట్లతో రెండు రోజుల్లోపు తమ సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఆసక్తి గల వారు 73827 53550, 99123 77296లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ అవకాశాన్ని డీఎస్సీ పరీక్షకు హాజరయ్యే ముస్లిం, క్రిస్టియన్లు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

### ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి కల్చరల్: శ్రీకపిలేశ్వర స్వామివారి ఆలయంలో మార్చి 1 నుంచి 10వ తేదీ వరకు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో ఆదివారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ముందు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం చేపట్టారు. తర్వాత 11.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భాలయం, ధ్వజస్తంభం, ఉప ఆలయాలు, ఆలయ పరిసరాలు, పూజా సామగ్రిని శుద్ధి చేసి సుగంధ ద్రవ్యాలతో ప్రోక్షణం చేశారు. ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి

- అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- మంగళం గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్'



మంగళం గ్రామంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి మంగళం: రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటినుంచి చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపట్టారని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళం గ్రామపంచాయతీలో ఆదివారం ఆ డివిజన్ అధ్యక్షులు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ప్రజాదరణ వెల్లువెత్తింది. పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు జాబితా బోర్డును ఆవిష్కరించారు. అనంతరం మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని కేవలం 57 నెలల్లో చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచన చేస్తే, నేడు అర్హులను వెతికి మరీ లబ్ధి చేకూరుస్తున్నట్లు వెల్లడించారు. పథకాల అమలులో కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడటం లేదు.. అర్హత ఉంటే చాలు అందరికీ అందించాలని ప్రభుత్వం పరితపిస్తోందని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో చంద్రగిరి ప్రజల దశా దిశా మారిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గడిచిన నాలుగున్నరేళ్లలో అనేక సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి తలుపు తట్టాయన్నారు. అర్హత ఒక్కటే ప్రామాణికంగా అవినీతికి అవకాశం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయడం జగనన్న ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. మరో వైపు దేశం గర్వపడేలా అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు అందజేస్తున్నామని వెల్లడించారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సచివాలయ వ్యవస్థ ద్వారా సార్థకమైందన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా వంటి పథకాలు అమలు చేసిన జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్న గొప్ప నాయకుడు సీఎం జగన్, ఆయనకు మనమందరం అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయలేని విధంగా నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా చేశారన్నారు. ప్రతి పంచాయతీలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రజలకు మంచినీటిని అందిస్తున్నామన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలే తన కుటుంబ సభ్యులంటూ వారి సేవలో తరించారని చెప్పారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, ప్రజల ముంగిటకు వచ్చి ఓట్లు అడగలేక ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంగళంలోని పంచాయతీల సర్పంచ్‌లు, అధ్యక్షులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న పార్టీ నేతలు



చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిపై పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలుకుతున్న మహిళలు, స్థానిక ప్రజలు

### ఏడీపీఎస్ జిల్లా కార్యవర్గంలో మద్దినాయనపల్లివాసులు

పాకాల: మద్దినాయనపల్లి గ్రామస్తులు ఏడీపీఎస్ జిల్లా కార్యవర్గంలో సభ్యులుగా ఎన్నికయ్యారు. ఆదివారం తిరుపతి అంబేడ్కర్ భవన్‌లో ఏడీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాస్టర్ ఇంగిలాల రామచంద్రరావు ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాకాల మండలం మద్దినాయనపల్లి గ్రామానికి చెందిన ఎస్.హరిప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఆరణి సందీప్ జిల్లా కార్యదర్శిగా, గొల్లపల్లి మునేంద్ర జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు. జిల్లాలోని దళితుల సమస్యలపై పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతనంగా ఎంపికైన సభ్యులు పేర్కొన్నారు. నూతనంగా ఎంపికైన వారికి స్థానిక గ్రామస్తులు రాయలసీమ మోహన్, విశ్రాంత హెచ్‌ఎం ఆదికేశవులు, మండలంలోని పలువురు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు.

### ఎమ్మెల్యే పెళ్లికానుక అందజేత



పెళ్లికానుక అందజేస్తున్న సచివాలయ కన్వీనర్ జానకీరాం, జ్యోతి

రామచంద్రాపురం: మండలంలోని కేకేవీపురం గ్రామంలో త్వరలో వివాహం చేసుకోనున్న వధువు ప్రభుజ్యోతి తల్లిదండ్రులకు సచివాలయ కన్వీనర్ జానకీరాం, జ్యోతి ఆదివారం ఎమ్మెల్యే పెళ్లికానుక అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తమ సొంత నిధులతో చంద్రగిరి నియోజకవర్గంలో వివాహం చేసుకోబోతున్న వధూవరులకు పట్టు వస్త్రాలు, బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, పసుపు కుంకుమ, పెళ్లికుమార్తెకు గాజులు, గ్రీటింగ్ కార్డు, తిరుమల శ్రీవారి ప్రసాదాలను అందిస్తున్నట్లు తెలిపారు.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





నాట్యం చేస్తున్న కళాకారులు

తిరుచానూరు(చంద్రగిరి): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన భరతనాట్యం అలరించింది. బెంగళూరుకు చెందిన రంజని, ఉమేష్ ఆధ్వర్యంలో కళాకారులు నిర్వహించిన భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా రంగపూజ, పుష్పాంజలి, తొడియంగల, గణపతి స్తోత్రం, థిల్లాన, అన్నమయ్య సంకీర్తనలు తదితర పాటలకు కళాకారులు ప్రణమ్య, ధాన్విక, దీపిక, సహస్ర, సాన్విక రెడ్డి, గౌతమి, జ్ఞాపిక, ఇషిత, అఫ్సాన, అక్షయ, లావణ్య దిశా, ప్రజ్ఞా భరద్వాజ్, సృజతన, శ్రీనిధి నాగరాజ్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కళాకారులను ఏఓ ఖాదర్‌వల్లీ సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు

పాకాల: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకుడు డాక్టర్ మాలేపాటి వాసు తెలిపారు. ఆదివారం ఈ కార్యక్రమానికి తిరుపతి స్విమ్స్ డైరెక్టర్ ఆర్.వి.కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య సేవలు అందించారు. ఉచిత వైద్య శిబిరాన్ని మాలేపాటి నారాయణమ్మ, మాలేపాటి లక్ష్మయ్యనాయుడు జ్ఞాపకార్థం వారి కుమారులు డాక్టర్ మునిరాజనాయుడు, డాక్టర్ రామ్మూర్తినాయుడు, డాక్టర్ వాసు, ప్రభాకర్ చౌదరి ఈ శిబిరాన్ని నిర్వహించారని తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 400 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించి, మందులను కూడా సరఫరా చేశారు. 12 మంది డాక్టర్లు, 25 మంది వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని వైద్య సేవలు అందించారు. శిబిరానికి విచ్చేసిన వారికి భోజన సౌకర్యాలు నామినేని సురేంద్రబాబు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్ఆర్.జయదేవ్‌నాయుడు, పరంధామనాయుడు, వెంకటాద్రిబాబు, స్విమ్స్ అసిస్టెంట్ డైరెక్టర్, పీఆర్వో పి.రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.



తుడా నిధులతో ఏర్పాటు చేసిన తాగునీటి బోరు



తుడా నిధులతో భాకరాపేటలో ఏర్పాటైన ఆట స్థలం

# ఆటకు స్థలం సిద్ధం

- యువత కోరిక నెరవేర్చిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- భాకరాపేట ఆటగాళ్ల ఆనందహేల
- ఆట స్థలంలో చేతి పంపు ఏర్పాటు

భాకరాపేట: యువ నాయకుడు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. యువత కోసం తుడా నిధులతో ఆట స్థలం సిద్ధం చేసి ఇస్తానని మాట ఇచ్చిన ఆయన వెంటనే నెరవేర్చారు. యువతకు ఇచ్చిన మాట కోసం ఆట స్థలానికి తుడా నిధులు రూ.2 లక్షలు మంజూరు చేశారు. భాకరాపేట సర్పంచ్ సాకిరి భూపాల్ నేతృత్వంలో ఆట స్థలాన్ని చదును చేసి ఆడుకునేందుకు అనువుగా సిద్ధం చేశారు. సర్వే నంబరు 629లో 0.89 సెంట్లు విస్తీర్ణంలో ఆట స్థలాన్ని కేటాయించి అందులో తుడా నిధులతోనే బోరు బావిని సైతం తవ్వించి చేతి పంపు అమర్చారు. దీంతో భాకరాపేట యువత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భాకరాపేట పట్టణం మండలంలోనే అతి వేగంగా అభివృద్ధి చెందుతోంది. అభివృద్ధి చెందుతున్న పట్టణంలో యువతకు ఆట స్థలం కేటాయించి అభివృద్ధి చేయడంపై గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

#### యువతకు ప్రాధాన్యం



యువత భాకరాపేట పట్టణానికి ఆట స్థలం కావాలని కోరారు. వారి కోరిక మేరకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆట స్థలం కేటాయించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. స్థలం కేటాయించడం వెంటనే ఆట స్థలం చదును చేయించి ఆడుకునేందుకు వీలుగా సిద్ధం చేశాం.

– సాకిరి భూపాల్, సర్పంచ్, భాకరాపేట

#### ఆటస్థలం ఇవ్వడం ఆనందంగా ఉంది



యువతను గుర్తించి భాకరాపేటకు ఆట స్థలం కేటాయించి అభివృద్ధి చేసినందుకు ఆనందంగా ఉంది. ప్రస్తుతం ఉన్న సమాజంలో యువతను గుర్తించడంతో పాటు, వారికి అవసరమైన ఆటలను ఆడుకునేందుకు వీలుగా స్థలం సిద్ధం చేయడం సంతోషకరం.

– లోకనాథ్, క్రికెట్ ఆటగాడు, భాకరాపేట

#### క్రీడలను ప్రోత్సహిస్తున్నారు



క్రీడలను ప్రోత్సహించి ఆట స్థలానికి తుడా నిధులను కేటాయించినందుకు ఎమ్మెల్యే, తుడా చైర్మన్‌కు చాలా థ్యాంక్స్. భాకరాపేటలో యువత క్రికెట్, వాలీబాల్ ఆటల పోటీల్లో తరుచూ పాల్గొంటారు. వారికి అనువైన ప్రదేశంలో ఆట స్థలాన్ని సిద్ధం చేసి ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది.

– వినయ్, క్రీడాకారుడు, భాకరాపేట

#### ఆట స్థలం చక్కగా ఉంది



సెలవులు వచ్చినా, వీకెండ్స్ వచ్చినా ఆటలు ఆడుకోవాలంటే బీడు భూములు, చెరువుల స్థలాలు వెతుక్కుంటూ వెళ్లే యువతకు పర్మినెంట్‌గా పక్కా ఆట స్థలం సిద్ధం చేసి ఇచ్చినందుకు కృతజ్ఞతలు. భాకరాపేట యువత ఆట స్థలం కేటాయించడంపై ఆనందంగా ఉన్నారు. అయితే ఈ ఆట స్థలంలోకి చొరబాటుదారులకు అవకాశం లేకుండా చూడాలి.

– అనిల్, క్రీడాకారుడు, భాకరాపేట

# రంకెలేసిన కోడెగిత్తలు



దూసుకెళ్తున్న కోడెగిత్తలు

- జనసంద్రమైన గొల్లపల్లి గ్రామం

రామచంద్రాపురం: మండలంలోని సీకాలేపల్లి పంచాయతీ గొల్లపల్లిలో ఆదివారం జల్లికట్టు నిర్వహించారు. వందలాదిమందితో గ్రామం జనసంద్రమైంది. ఉదయం పశువులకు కొమ్ములకు రంగులను పూసి అందంగా తయారు చేశారు. కొయ్యతో చెక్కిన పలకలు, రంగు కాగితాలు, వివిధ రకాల దేవుళ్ల బొమ్మలను అతికించి, డప్పులు కొట్టి పశువులను జనంలోకి వదిలారు. యువకులు పశువులను నిలువరించి వాటి కొమ్ములకు ఉన్న బహుమతులను సొంతం చేసుకోవడానికి పోటీ పడ్డారు. కొంత మంది పశువుల యజమానులు తమకు నచ్చిన నాయకుల చిత్రాలను, వివిధ దేవుళ్ల బొమ్మలను పలకలకు అతికించారు. అనంతరం జల్లికట్టు తిలకించడానికి వచ్చిన ప్రజలకు అన్నదానం చేశారు.



ప్రత్యేక అలంకరణలో ఉన్న కోడెగిత్త



కోడెగిత్తను నిలువరిస్తున్న యువకులు





జనంలోకి దూసుకొస్తున్న కోడెగిత్తలు, కోడెగిత్తను నిలువరిస్తున్న యువకుడు

# ప్రాచీన యుద్ధ కళలను కాపాడుకోవాలి

- ఆదిదేవ ఫౌండేషన్ చైర్మన్ ఆదినారాయణ



తుమ్మలగుంట స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ప్రాచీన యుద్ధ కళా విన్యాసాలు





తిరుపతి రూరల్: కర్రసాము, కత్తిసాము, గదాయుధం, ధనుర్విద్య వంటి ప్రాచీన యుద్ధ కళలను కాపాడుకోవాలని ఆదిదేవ ఫౌండేషన్ చైర్మన్ ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని కేవీఎస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆదివారం 'సిలంబమ్' వరల్డ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రాచీన యుద్ధ కళల పోటీలను నిర్వహించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వందలాది మంది చిన్నారులు ఈ పోటీల్లో పాల్గొని, తమ యుద్ధ కళా నైపుణ్యాలను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ ప్రాచీన యుద్ధ కళలను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అడిగిన వెంటనే సిలంబమ్ పోటీలను నిర్వహణకు ముందుకు రావడమే కాకుండా, దాదాపు 750 మందికి భోజనాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

### రేపు 'మూడు దారులు' పుస్తక పరిచయ సభ

తిరుపతి సిటీ: ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు దేవులపల్లి అమర్ రచించిన 'మూడు దారులు' పుస్తక పరిచయ సభ ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్ వేదికగా మంగళవారం నిర్వహించనున్నారు. న్యూఢిల్లీలోని ప్రముఖ రూప పబ్లికేషన్స్ సంస్థ ఈ పుస్తకాన్ని ప్రచురించింది. ఇదే పుస్తకాన్ని ఆయన ఆంగ్లంలోనూ రచించారు. ఆంగ్ల సంపుటిని గత మాసం 16వ తేదీన ఢిల్లీలో ఆవిష్కరించారు. తెలుగులో రచించిన పుస్తక పరిచయ సభకు పేరొందిన సీనియర్ పాత్రికేయులు, మేధావులు హాజరుకానున్నారు. మూడు దారులు పుస్తక రచనలో ప్రధానంగా రచయిత దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, చంద్రబాబు నాయుడు, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముగ్గురు నాయకులు ప్రజాసేవలో ఎంచుకున్న విభిన్నమైన దారులు, అనుసరించిన పద్ధతులు, పాలనపైన సవివరంగా ప్రస్తావించారు. అధికారం కోసం వెన్నుపోట్లకు సైతం వెనుకాడని వారి తెగింపును కళ్లకు కట్టినట్లు రచయిత పుస్తకంలో పొందుపరిచారు. దీంతో పాటు తెలుగు రాష్ట్రాల ఆవిర్భావం, విలీనం, విభజన పరిణామాలు, ఉద్యమాలు, ఆంధ్ర రాష్ట్ర రాజకీయాలపై విశ్లేషణాత్మక రచన చేశారు.